జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
నిజామాబాద్
సోమవారం 20 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

## సుదర్శన్ రెడ్డితో విద్యావేత్త రజనీకాంత్ భేటీ



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** కాకతీయ విద్యా సంస్థల డైరెక్టర్, విద్యావేత్త సీహెచ్ రజనీకాంత్ ఆదివారం మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కలిశారు. సుదీర్ఘంగా భేటీ అయిన వారు విద్యారంగంపై చర్చించారు. జిల్లాలో విద్యావ్యవస్థ పరిస్థితులపై ఎమ్మెల్యే ఆరా తీశారు. కాగా.. ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు 45 రోజుల ఉచిత స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు సుదర్శన్ రెడ్డి తెలిపినట్లు సమాచారం. జిల్లాలోని యువత ఉద్యోగాలు సాధించడంలో భాగంగా ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిసింది. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జిల్లా యువత బాగుకోసం ఈ నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయమని, ఇందుకోసం తమవంతుగా సహకారం అందిస్తామని రజినీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నాం



### -బిజేపి పసుపు రైతులను మోసం చేయడం మానుకోవాలి
### - ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నామని, కానీ పసుపు బోర్డు ఏర్పాటు ప్రకటించిన విధానంపై అభ్యంతరాలున్నాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. నిజామాబాద్ లో బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్ధన్ లతో కలిసి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పసుపు బోర్డు ప్రారంభోత్సవం బీజేపీ కార్యక్రమంలా చేశారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆహ్వానించకుండా ప్రోటోకాల్ పాటించలేదని కేవలం

## ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు కాంగ్రెస్ కమిటీలుగా ఉన్నాయి



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:ప్రభుత్వ సంక్షేమ పథకాల పై ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమన్వయ సమావేశంలో లిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు ఇందిరమ్మ ఇండ్లు అర్బన్ నియోజకవర్గంలో గత 11 సంవత్సరాలనుండి ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని నాగారంలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థలో ఉన్నాయన్నారు.హౌసింగ్ మంత్రి పోగులేటి దసరాకే ఇండ్లు ఇస్తామని సంక్రాతి వచ్చిన మోక్షం లేదన్నారు.వాటి మరమ్మత్తులకు సరిపడా నిధులు కేటాయించి %+ూ% కి వ్యతిరేకంగా జరిగిన జాబితాను రద్దు

## తాగునీరు, పారిశుధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం



